క్లుప్తంగా

విగ్రహావిష్కరణ

తిరుమలాయపాలెం: మండలంలోని ఎదుళ్లచెరువు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యాన బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. గౌడ సంఘం నాయకులు చామకూరి శ్రీనివాస్‌గౌడ్, చావగాని ఉపేందర్, చంద్రశేఖర్, సొంటి రాములు, శ్రీనివాసరావు, దర్గయ్య, మహేష్, లక్ష్మయ్య, ఉపేందర్, వీరభద్రం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాన్ని వేరు చేయాలి

ఖమ్మంరూరల్: మండలంలోని కొండాపురం ఎంపీటీసీ స్థానం నుంచి ఆరెంపుల వేరు చేసి ఆరెంపులకు ప్రత్యేక ఎంపీటీసీ స్థానాన్ని కేటాయించాలని కోరుతూ రెండు గ్రామాల అఖిలపక్షం నాయకులు మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ పద్మావతికి శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఎం, బీఆర్‌ఎస్ నాయకులు చింతమళ్ల రవికుమార్, పి.మోహన్‌రావు, సతీష్ బి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు కృషి..

ఖమ్మంసహకారనగర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సీపీఎస్ రద్దు కోసం కృషి చేస్తానని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని డైట్ కళాశాలలో ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మళ్లీ ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు.

'సర్వజ్ఞ' విద్యార్థినికి అవార్డు

ఖమ్మంసహకారనగర్: హైదరాబాద్ భాస్కర ఆడిటోరియంలో సాంస్కృతిక లలిత కళల సమాఖ్య ఆధ్వర్యాన నిర్వహించిన జాతీయ నృత్య, సాంగీత చాంపియన్‌షిప్ పోటీల్లో సర్వజ్ఞ విద్యార్థిని పి.యోగ్యశ్రీ ప్రతిభ కనబరిచి నాట్య శిరోమణి అవార్డు లభించిందని డైరెక్టర్ ఆర్‌వీ నాగేంద్రకుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఖమ్మంలోని వీడీవోస్ కాలనీలో గల పాఠశాలలో విద్యార్థినిని అభినందించారు. పాఠశాల డైరెక్టర్ నీలిమ, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది సైతం విద్యార్థినిని అభినందించారు.

ఖమ్మం అర్బన్ డీటీగా వెంకటేశ్వర్లు

ఖమ్మం సహకారనగర్: జిల్లా పౌర సరఫరాల శాఖ ఖమ్మం అర్బన్ డిప్యూటీ తహసీల్దార్(డీటీ)గా మెచ్చు వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వైరా ఆర్ఐగా పని చేస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడకు రాగా, ఇప్పటివరకు ఖమ్మం రూరల్ డీటీ విజయబాబు ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వర్తించారు. తొలుత జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్‌కుమార్‌ను మెచ్చు మర్యాద పూర్వకంగా కలిశారు.

పాస్టర్ల కమిటీ ఎన్నిక

కూసుమంచి: కూసుమంచి మండల పాస్టర్ల ఎగ్జిక్యూటివ్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఎస్.యోహాను, ఉపాధ్యక్షుడిగా బి.రాజ్‌కుమార్, కార్యదర్శిగా జాన్‌వెస్లీ, సహాయ కార్యదర్శిగా బి.సక్రూ నాయక్, కోశాధికారిగా రెలిన్‌జాన్‌ను ఎన్నుకున్నారు. వీరితో పాటు ఈసీ సభ్యులుగా లస్కర్ నాయక్, యాకోబు, ప్రచార కార్యదర్శిగా జాన్సన్, గౌరవాధ్యక్షుడిగా గాబ్రియేల్, సలహాదారుగా మార్కు తదితరులను ఎన్నుకున్నారు.

యూరియా విక్రయాలపై విచారణ

నేలకొండపల్లి: నేలకొండపల్లి సొసైటీలో ఎరువుల విక్రయాలలో అవకతవకలు జరిగినట్లు సొసైటీ డైరెక్టర్ మన్నె కృష్ణారావు డీసీఓకు ఫిర్యాదు చేయడంతోశుక్రవారం విచారణ చేపట్టారు. ఈనేపథ్యానడీసీఓ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుబ్బారావు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని రికార్డులను తనిఖీ చేసి కొనుగోలు చేసిన రైతుల వివరాలు సేకరించారు. కాగా, విచారణకు సంబంధించిన వివరాలు వెల్లడించేందుకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ నిరాకరించారు. నేలకొండపల్లి సొసైటీ సీఈఓ ఖమ్మం వెంకటేశ్వర్లు, సిబ్బంది కనపర్తి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల చిన్నారికి అస్వస్థత

నేలకొండపల్లి: మండలంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రానికి వస్తుండగా ఐదేళ్ల చిన్నారి అస్వస్థతకు గురైంది. కేంద్రానికి శుక్రవారం వచ్చే క్రమాన పాప స్థానిక పాఠశాల వద్ద ఆడుకుంటుండగా.. ఆమె కాలిపై పాము కాటేసినట్లు తెలుస్తుండగా, కుటుంబీకులు ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే, చిన్నారిని పాము కాటేసిందా లేక ఏదైనా కట్టె తగిలి గాయమైందా అన్నది తెలియరాలేదు. చిన్నారికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు చెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఇండికేటర్ వేయలేదని వ్యక్తిపై దాడి

నేలకొండపల్లి: మండలంలోని కొత్తకొత్తూరుకు చెందిన జి.ఆంజనేయులు శుక్రవారం తన బైక్‌పై నేలకొండపల్లి వెళ్లేందుకు స్థానిక ప్రైవేట్ పాఠశాల వద్ద యూటర్న్ తీసుకున్నాడు. ఈక్రమంలో బైక్‌పై కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న ఓ యువకుడు ఇండికేటర్ వేయకుండా యూటర్న్ తీసుకుంటున్న ఆంజనేయులుపై దాడి చేశారు. దీంతో బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా..అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

కేఎంసీ కసరత్తు..!


ఓ షాపు యజమాని వద్ద పన్ను వసూలు చేస్తున్న కేఎంసీ బృందం

పన్నుల వసూళ్లపై దృష్టి

- కమర్షియల్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్
- 40 మందితో బృందాలుగా ఏర్పాటు
- మూడు రోజుల్లో రూ.75 లక్షలకు పైగా వసూళ్లే లక్ష్యం

మొత్తం అసెస్‌మెంట్ల సంఖ్య	- 89,200
ఈ ఏడాది పన్నుల వసూలు లక్ష్యం	- రూ.34.80 కోట్లు
ఇప్పటి వరకు వసూలైనవి	- రూ.18.20 కోట్లు
ఇంకా కావాల్సినవి	- రూ.16.60 కోట్లు

ఖమ్మంమయూరిసెంటర్: ఆస్తి పన్ను బకాయిల వసూళ్లను ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు వేగవంతం చేశారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులు వసూళ్ల మందకొడిగా సాగుతుండడంతో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. యజమానులు సకాలంలో పన్నులు చెల్లించకపోవడంతో అధికారులు క్షేత్రస్థాయికి వారికి అవగాహన కల్పిస్తూ పన్నులు వసూలు చేయాలని నిర్ణయించారు. ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు వేచి ఉండకుండా.. ముందస్తుగానే పన్నులు చెల్లించి రశీదు పొందాలని యజమానులకు సూచిస్తున్నారు. ఈనేపథ్యాన పన్నులు చెల్లించిన వారికి వెంటనే రశీదు ఇచ్చి పన్ను బకాయిలు క్లీయర్ అయినట్లు సూచిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.34.80 కోట్లు పన్నులు వసూలు చేయాలని లక్ష్యం నిర్దేశించుకోగా.. ఇప్పటి వరకు రూ.18.20 కోట్లు వసూలు చేశారు.

కమర్షియల్ ప్రాంతాలపై దృష్టి..

కేఎంసీకి వచ్చే ఆస్తి పన్ను ఆదాయంలో అత్యధికంగా కమర్షియల్ ప్రాంతాల నుంచే వస్తుంది. వీరంతా ఏటా ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు పన్నులు చెల్లించకపోవడంతో అధికారులు ముందుగానే పన్నులు వసూలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. రెవెన్యూ విభాగం ఆర్ఓ ఆధ్వర్యాన ఆర్ఐలు, బిల్లు కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది మొత్తం 40 మందిని బృందాలుగా చేసి ఈ ప్రాంతాల్లో పన్నుల వసూళ్లకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం నుంచి ఈ బృందాలకు ప్రత్యేక టీషర్ట్‌లు, క్యాప్‌లను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్లు చేయిస్తున్నారు.

రోజుకు రూ.25 లక్షలు లక్ష్యంగా..

వీలైనంత త్వరగా కేఎంసీ ఆస్తి పన్ను లక్ష్యాన్ని అధిగమించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే గత నాలుగైదు రోజులుగా రోజుకు రూ.20 లక్షల వరకు పన్నులు వసూలు చేస్తుండగా.. ఇక నుంచి ప్రతి రోజు రూ.25 లక్షలు పన్నులు వసూలు చేయాలని నిర్ణయించారు. తొలి రోజు శుక్రవారం కమాన్ బజార్, కస్బాబజార్ ప్రాంతాల్లో ప్రతీ ఇళ్లు, షాపులకు వెళ్లి పన్నులు చెల్లించాలని కోరారు. ఇక శనివారం, సోమవారం గాంధీ చౌక్, గాంధీగంజ్, కాల్వొడ్డు, మయూరిసెంటర్ నుంచి వైరా రోడ్డు మీదుగా రోటరీనగర్ వరకు, మమతా రోడ్డు తదితర ప్రాంతాల్లో పన్నులు వసూలు చేయనున్నారు.


పన్ను కట్టాలని కోరుతున్న సిబ్బంది

రూ.35 కోట్లు లక్ష్యంగా..



ఈ ఆర్థిక సంవత్సరం రూ.35 కోట్ల పన్నులు వసూలు చేయాలని నిర్దేశించుకున్నాం. గత వారం రోజులుగా రోజుకు రూ.20 లక్షల వరకు పన్నులు వసూలు చేస్తున్నాం. ఇక నుంచి రోజుకు రూ.25 లక్షలకు పైగా వసూలు చేసేలా ప్రణాళిక చేశాం. ఆస్తి పన్నులతో పాటు పంపు పన్నులు వసూలు చేస్తున్నాం. కమర్షియల్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం.

– అభిషేక్ అగస్త్య, కమిషనర్, కేఎంసీ

నోటీసులు ఇస్తున్నాం..



కమర్షియల్ ప్రాంతాల్లో యజమానులను కలిసి పన్నులు చెల్లించాలని కోరుతున్నాం. బకాయిలు ఉన్న వారికి నోటీసులు ఇస్తున్నాం. పన్నులు చెల్లించేందుకు యజమానులు ముందుకు వస్తున్నారు. ఆర్థిక సంవత్సరం చివరి వరకు వేచి ఉందామనుకునే వారికి పన్నులు చెల్లించాలని సూచిస్తూ దాని వలన కలిగే ప్రయోజనాలకు వివరిస్తున్నాం.

– జి.శ్రీనివాస్, ఆర్ఓ, కేఎంసీ

విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులు

ఖమ్మంవ్యవసాయం: పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇంజనీర్స్ అండ్ ఎంప్లాయీస్ ఖమ్మం జేఏసీ ఆధ్వర్యాన శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఇంజనీర్లు, ఉద్యోగులు నిరసన తెలిపారు. చండీగర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రైవేటీకరణను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలుకు శరవేగంగా పావులు కదుపుతుందని, దీన్ని విద్యుత్ సంఘాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని సంఘ నేతలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ డీఈ హీరాలాల్, డీఈ వెంకటేశ్వరరావు, అకౌంట్స్ ఆఫీసర్ మురళి, వివిధ సంఘాల నాయకులు, కంపెనీ ప్రతినిధులు మందపాటి సత్యనారాయణరెడ్డి, ఎం.ప్రసాద్, రవికుమార్, నరేష్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీధర్, రజని, మానస, ఖైరున్నీస్సా తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 2వ డివిజన్ పాండురంగాపురం రామాలయం వద్ద ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యాన శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు. యువత చెడుమార్గాల్లో పయనించకుండా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొంటూ రక్తదానం చేసిన వారికి పండ్లు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు హెచ్చు వెంకటేశ్వర్లు, శ్రీ సన్‌షైన్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత సున్నా పుల్లారావు, సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్, ప్రభుత్వ వైద్యుడు సందీప్‌కుమార్, నర్సింగ్ ఆఫీసర్ స్వరూపలతో పాటు హెచ్చు వినయ్, కట్టా వెంకటేష్, శీలం శ్రీనివాస్, చల్లా రాంబాబు, చిన్న మల్లేశం, వీరబాబు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలో ఎస్సెస్సీ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోస్టర్లను ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులలో ప్రతిభతో పాటు సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ సంఘం తరఫున ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సంఘం పనిచేస్తుందన్నారు. విద్యార్థులు టాలెంట్ టెస్టును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శులు నాగుల మీర, శివనాయక్, వంశీ, హరికృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు పథకాలు వర్తింపజేయాలని వినతి

ఖమ్మంరూరల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన దళితులందరికీ వర్తింపజేయాలని కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు పి.సత్యనారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం కేవీపీఎస్ ఆధ్వర్యాన ఎంపీడీఓ కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. దళితవాడల్లో కనీస అవసరాలైన కూడు, గూడు కల్పించాల్సిన పాలకులు దళితుల అభివృద్ధిపై ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పగిడిపల్లి వెంకట్రావు, ఆరెంపుల ఉప్పలయ్య, ఏపూరి వరకుమార్, మిరియాల సారయ్య, నూకల బాలరాజు, జి.ఉపేందర్, ఎం.లాలుబాబు తదితరులు పాల్గొన్నారు.

దోషులను శిక్షించాలి

రఘునాథపాలెం: సూర్యాపేటలో కృష్ణ అనే యువకుడిని కులాంతర వివాహం చేసుకున్నాడని కుల దురహంకారంతో హత్య చేసిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని చిమ్మపుడి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో గతంలో మిర్యాలగూడ ప్రణయ్ కుల దురహంకార హత్య దగ్గర నుంచి రోజురోజుకు కుల దురహంకార హత్యలు పెరిగిపోతున్నాయని, ఇలా జరగకుండా ఉండేందుకు దోషులనుకఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు దశరథ వీరబాబు, దొంతు గణేష్, షేక్.సోను, నఫీర్, లోహిత్‌రెడ్డి, అజయ్, శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలు చేయాలి

నేలకొండపల్లి: ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని తహసీల్దార్, మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి జె.మానిక్‌రావ్ ఆదేశించారు. ఈనేపథ్యాన శుక్రవారం పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలను తొలగించారు. ఎన్నికల ముగిసే వరకూ కోడ్ అమలులో ఉంటుందని, గ్రామాల్లోనూ కోడ్ అమలు చేయాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్వైల్ టీమ్ అధికారి ఆలస్యం మధుసూదన్‌రావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం

నేలకొండపల్లి: స్థానిక వాసవీ భవన్ అధ్యక్షుడిగా మాటూరి సుబ్రహ్మణ్యం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యదర్శులుగా అచ్యుత్ రామయ్య, రామశేషయ్య, కోశాధికారిగా ఎర్రా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా రేగూరి వాసవి, దోసపాటి కల్పన, తెల్లాకుల జయశ్రీ, గెల్లా జనార్దన్‌తో పాటు మొత్తం 27 మంది ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి సీతాచందర్‌రావు, రేగూరి హనుమంతరావు, దోసపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈనేపథ్యాన శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా గోపూజ, కుంకుమ్మ పూజ చేశారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ఖమ్మంఅర్బన్: జాతీయ క్రికెట్ పోటీలకు నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లి గురుకుల పాఠశాలకు చెందిన పగిడిమళ్ల యశస్విని ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మీసాల సునీత తెలిపారు. ఈనేపథ్యాన శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య విద్యార్థినికి రూ.15 వేల చెక్కును అందించి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మోదుగు రమేష్ బాబు, అధ్యాపకురాలు జయంతి వాసుకి శుభమంగళ, ఎస్‌జీఎఫ్‌టీ జిల్లా ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, గ్రంథపాలకురాలు భూక్యా తారా, విద్యార్థిని తండ్రి కమలారావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని శుక్రవారం ఎస్ఎఫ్ఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పది నెలల బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, మనోజ్, ఉపేష్ త్రినాథ్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడిటోరియంలో జీవాల మేతపై ఈఓ సీరియస్

సాక్షి ఎఫెక్ట్..

నేలకొండపల్లి: స్థానిక భక్త రామదాసు ధ్యానమందిరంలోని ఆడిటోరియంలో జీవాల ఘటనపై భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం ఈఓ ఎన్.రమాదేవి సీరియస్ అయ్యారు. సాక్షిలో రామదాసు మందిరం ఆవరణే ఇది.. అనే కథనం ప్రచురించగా.. ఈఓ స్పందించి విచారణకు ఆదేశించి, సదరు జీవాల యాజమానులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని స్థానిక అర్చకుడికి సూచించారు. మందిరం చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు అంచనాలు రూపొందించడంతో పాటు మందిరంలోకి జీవాలు రాకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

పంట పొలాలు కాపాడాలి

నేలకొండపల్లి: మండలంలోని అప్పలనరసింహపురంలో ఫ్యాక్టరీ వలన దెబ్బతింటున్న పంట పొలాలను బీజేపీ ప్రతినిధి బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ వలన ఏర్పడే పొల్యూషన్‌తో కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కళ్యాణం నాగేశ్వరరావు, మల్లేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష, మూడు రమేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలు..

● నూతన సంవత్సర క్యాలెండర్లు..

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం సందర్భంగా శుక్రవారం ఖమ్మంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు జూపూడి ప్రభాకర్, చెన్నయ్య, గండమల్ల సమత, సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షుడు దిగంబర కాంబ్లీ మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలకు విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ జాతిని మేల్కొల్పేది ఒక్క ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, పల్లా రాజశేఖర్, రమేష్, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా నాయకులు జంగం లక్ష్మణరావు, ప్రసాద్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంగం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల రవికుమార్, ప్రకాష్, గార్లపాటి రవి, కృష్ణ, వీరబాబు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.


డైరీ ఆవిష్కరిస్తున్న అధికారులు, ఇంజనీర్లు

● పవర్ ఇంజనీర్స్ డైరీ..

ఖమ్మంవ్యవసాయం: తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టీజీపీఈఏ) 2025 డైరీని శుక్రవారం ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈ ఎ.సురేందర్, ట్రాన్స్‌కో ఎస్ఈ బి.శ్రీనివాస్, అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి హీరాలాల్, అంజయ్య, ఖాదర్‌బాబా, కిరణ్, భద్రుపవర్, వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

● ఖాళీ ప్లాట్ల యజమానులకు నోటీసులు..

ఖమ్మంఅర్బన్: ఖాళీ ప్లాట్లలో చెత్త ఉన్న యజమానులకు నోటీసులు ఇవ్వాలని, లేదా ఆప్లాటులోని చెత్తను మున్సిపల్ కార్మికులచే శుభ్రం చేయించి అయినా ఖర్చును ప్లాటు యజమానికి పెనాల్టీ కింది విధించాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగ్యస్త్య శానిటరీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం నగరంలోని 4వ డివిజన్‌లో ఆయన పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఏ డివిజన్‌లోనూ చెత్త, మురుగు కనిపించకుండా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

● రోడ్డు వెంట బడ్డీ కొట్ల తొలగింపు..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ప్రధాన రహదారుల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఏర్పాటు చేసిన బడ్డీకొట్లు, అనాధికారిక నేమ్ బోర్డులను కేఎంసీ అధికారులు తొలగించారు. నగరంలోని పీజీ కళాశాల పక్కన బైపాస్ రోడ్డు వెంట ఉన్న దబ్బాకొట్లను డీఆర్ఎఫ్ సిబ్బందితో శుక్రవారం తొలగించారు. రోడ్ల వెంట ఉన్న అనాధికారిక నిర్మాణాలు, దబ్బాలను యజమానులే తొలగించాలని అన్నారు.


బైపాస్‌లో దబ్బా కొట్టును తొలగిస్తున్న డీఆర్ఎఫ్ సిబ్బంది

● కేఎంసీ విభాగాలపై కమిషనర్ ఆరా..

కేఎంసీ కార్యాలయంలో పలు విభాగాలను కమిషనర్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. ఉద్యోగులు, సిబ్బంది విధివిధానాలపై ఆరా తీశారు. డీబీ విభాగంలో మార్పులు చేసినా ఒకరిద్దరు అక్కడ నుంచి కదలకపోవడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సిబ్బంది తీరు మార్చుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. విధులపై సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని చెప్పింనట్లు తెలిసింది.

వితరణల వెల్లువ..

● గురుకుల విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

ఖమ్మంఅర్బన్: నగరంలోని వెలుగుమట్ల అర్బన్ గురుకుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు, నోట్ పుస్తకాలు తదితర సామగ్రిని ఏఎంఓ కె.రవికుమార్, ఎంఈఓ శైలజాలక్ష్మి శుక్రవారం పంపిణీ చేశారు. మొత్తం 120 మంది విద్యార్థులకు అందించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి పి.విరిత తెలిపారు. ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.


ఖమ్మంఅర్బన్: నోట్ పుస్తకాలు అందిస్తున్న ఏఎంఓ, ఎంఈఓ తదితరులు

● ఎస్సెస్సీ విద్యార్థులకు పరీక్ష సామగ్రి..

కూసుమంచి: పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ తరఫున పాలేరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రిని శుక్రవారం విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అందజేశారు. తమ విద్యాలయ తరఫున ప్రతీ ఏడాది కొందరు విద్యార్థులకు సామాజిక సేవలో భాగంగా పరీక్షా సామగ్రి అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

● ప్రభుత్వ కళాశాలకు రిఫ్రిజిరేటర్..

కూసుమంచిలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు తాగునీరు కోసం కూసుమంచిలోని నేస్తం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యాన రూ.25వేల విలువైన వాటర్ డిస్పెన్సర్ రిఫ్రిజిరేటర్‌తో పాటు విద్యార్థులకు క్రీడా సామగ్రిని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలకల నాగార్జున్ మాట్లాడుతూ.. తమ సొసైటీ కళాశాల అభివృద్ధికి సహకరిస్తుందని, పరీక్షలు, హాజరు నమోదులో కళాశాలలో టాపర్‌గా నిలిచిన వారికి రూ.5,016 చొప్పున నగదు బహుమతి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు, సొసైటీ సభ్యులు అంజయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.


కూసుమంచి: రిఫ్రిజిరేటర్, క్రీడా సామగ్రి అందిస్తున్న నాగార్జున్

సన్మానాలు..

● ఖమ్మం మార్కెట్ చైర్మన్‌కు..

ఖమ్మంవ్యవసాయం/ఖమ్మంమామిళ్లగూడెం/ఖమ్మంఅర్బన్: ఖమ్మం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమించబడిన యరగర్ల హన్మంతరావును శుక్రవారం తెలంగాణ యాదవ మహాసభ జిల్లా ప్రతినిధి బృంధం సన్మానించింది. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గుమ్మ రోషయ్య, కోశకారి కొప్పుల నర్సింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్, కన్వీనర్ కోడి లింగయ్య, ఉపాధ్యక్షుడు జడ మల్లేష్, 30వ డివిజన్ కార్పొరేటర్ ముక్కల కమల, జిల్లా నాయకులు సారిక రాము, ఖమ్మం త్రీటౌన్ నాయకులు రెడ్డబోయిన కన్నయ్య, ముత్తబోయిన లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ మేనేజర్‌కు..

ఖమ్మంమయూరిసెంటర్: టీజీఎస్ ఆర్టీసీలో ఖమ్మం రీజియన్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్)గా పనిచేసి పదవీ విరమణ పొందిన నాగేశ్వరావును శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ మేనేజర్ సరిరామ్ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు భవానిప్రసాద్, జీఎం పవిత్ర, డిపో మేనేజర్లు, సూపర్‌వైజర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


ఖమ్మంమామిళ్లగూడెం: శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సంఘం నేతలు

● డాక్టరేట్ గ్రహీతకు..


ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల డాక్టరేట్ పొందిన ఖమ్మంకు చెందిన కొరిపల్లి శ్రీనివాస్‌ను రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా, సూర్యాపేట జిల్లా నాయకుడు రాయబారపు కుటుంబరావు, బోయ కిరణ్ తదితరులు శుక్రవారం ఖమ్మంలో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాస్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవ చేయడం అభినందనీయన్నారు.

● జిల్లా గ్రంథాలయ ఉద్యోగికి..

ఖమ్మంగాంధీచౌక్: జిల్లా గ్రంథాలయ సంస్థలో చాల ఏళ్లుగా పనిచేస్తూ జూనియర్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ పొందిన ఎ.కనకవల్లిని శుక్రవారం సంస్థ అధికారులు, ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.అర్జున్, జిల్లా యూనియన్ నాయకులు, సహచర ఉద్యోగులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ఆందోళన

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రైవేట్ ఆస్పత్రుల ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ ఆస్పత్రిని బలోపేతం చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.శిరోమణి, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీ రాకేష్‌లు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాస్పత్రిలో సరైన వైద్యం అందక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల బాట పడుతున్నారని, దీన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని, ప్రభుత్వాస్పత్రిలో ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ధర్నాలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోకినపల్లి లలిత, ఆవుల మంగతాయి, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు టి.ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి శోభ, లక్ష్మణ్, అరుణ్, సరోజిని, నరసమ్మ, ప్రమీల, చైతన్య, స్వాతి, అనిత, అలివేలు, రమేష్, వెంకటేష్, రామారావు, కనకరాజు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న నాయకులు